# పాత పగ

★ రచన: "శ్రీకేశ్"

"మదన్ ... మదన్" అనే పిలుపు విని వెనక్కి చూసాను.

చిన్ననాటి స్నేహితుడైన సురేశ్ నన్ను పిలుస్తూ వడివడిగా అడుగు లేసుకుంటూ నా వైపు వస్తున్నాడు. అతని ముఖంలో అత్రుత భయము గోచరిస్తున్నాయి.

ఏవో పూర్వపు గుర్తులు కొన్ని నాలో మెదిలాయి.

ఏవో అనుభవాలు ఎదలో కదిలాయి.

నా ముఖంలో రంగులు త్వరత్వరగా మార్పు చెందాయి.

ఏ విషయమో అని అక్కడ ఆగాను.

"మదన్ ... ప్లీజ్. నాకొక రెండు గంటలు వసతి కల్పించరా! నన్ను ఏదో దుష్టశక్తి తరుముకొస్తున్నాయి ప్లీజ్..." అంటూ దైన్యంగా ముఖం పెట్టి అడుగుతున్నాడు.

"దానికేం భాగ్యంరా. రెండు గంటలేమిటి, రెండు నెలలుండు. నీకేమి భయంలేదు" అని అందామనుకున్నాను.

పెదవి విప్పక ముందే ఏదో దాన్ని అదిమివేసింది.

పూర్వపు రోజులను గుర్తుకు తెచ్చింది.

కరుణను అదిమివేసి, కసిని పెంచి, కపటపు నవ్వును పులిమింది.

"అట్టే రెండు రోజులేంటి, రెండు నెలలైనా ఇస్తును. కాని..." అంటూ ఆగాను.

"కాని ..." అంటూ ప్రశ్నార్థకంగా అతలో చూస్తున్నాను.

అతని చూపులను తట్టుకోలేక తలక్రిందికి వాల్చాను.

"క్షమించు సురేశ్" అని మళ్ళీ ఏదైనా నన్ను కట్టేస్తుందో ఏమో! అనుకొని త్వరత్వరగా అడుగు లేసాను.

* * *

"హలో సార్. హత్యగావింపబడిన వ్యక్తి మిష్టర్ సురేశ్. నా క్లోజ్ ఫ్రెండ్. హీజ్ నేటివ్ ప్లేస్ ఈజ్ చొప్పదండి. ఐనో వెరీ వెల్ ఏబౌట్ హిమ్" అంటు విష్ చేస్తూ చెప్పాను.

"కూర్చోండి" అని ఒక సీటు చూపించాడు.

వివరాలు అన్ని తెలుసుకుని నమ్మక మనిపించిన తర్వాత ఒక కానిస్టేబుల్‌ని పిలిచి సురేశ్ యొక్క వాచి, గోల్డుచైన్, రెండుంగరాలు సూట్ కేసుతో తెప్పించాడు. అవన్ని తీసుకున్నాను. వాటిని చూడగానే కళ్ళల్లో నీరు గిర్రున తిరిగింది.

"సారీటు సే" ఆ శవాన్ని పూడ్చేపించాము. భయంకరంగా తెలియకుండా ఆ హత్యచేసారు" అంటు తెలిపాడు యస్ ఐ.

"ఓకే" అంటూ వస్తువులు తీసుకుని లేచాను.

పార్కులోకి వెళ్ళి సూట్ కేసును తెరిచాను. అందులో చాలాంగ డ్రెస్సులున్నాయి. క్రొత్తవే చూసి వాటిని తీసాను.

గోల్డుచైను, రెండుంగరాలు, వాచి, తీసాను. దాదాపు చైను, ఉంగరాలు కలిసి మూడు తులాలున్నాయనుకున్నాను. వాటికి మూడువేల రుపాయలు అని అంచనా వేసుకున్నాను.

రింగులు వేళ్ళకి తొడుక్కున్నాను.

చైను మెడలో వేసుకున్నాను.

వాచి చేతికి పెట్టుకున్నాను.

లేచి అడుగులు వేసాను...




ఫోన్ నెం. 21286



Saradha
—KNITTING MILLS—
TIRUPUR-638604.

సురేశ్ బట్టల జతలను పాత బట్టల వాడికి అమ్మగా మూడొందల రూపాయలు వచ్చాయి. అవి తీసుకుని వస్తున్నాను...

సురేశ్ జ్ఞాపకాలు మదిలో మెదుల్తున్నాయి...

సురేశ్, నేను క్లాస్‌మెట్సుము నేను ఈనాడు అతన్ని అంత ద్వేషించడానికి కారణాన్ని నేను మళ్ళీ ఒక సారి ఆలోచిస్తే నాదనాకే అసహ్యం వేస్తున్నది. ఆ కారణం మేమిటో తెలుసా, నేను చదువుకునే రోజుల్లో నన్నతడు గేలి చేయడమే. అందరి మధ్యలో నన్నొక చవటగా చెప్పడమే నేనాడు ఎంతో బాధ పడేవాన్ని నన్ను వాళ్ళు గేలి చేస్తుంటే చంపేయాలన్నంత కోపము వచ్చేది కాని ఆడ రోమియోలందరూ వాని స్నేహితులే. చివరకు నేను అసహాయంగా అక్కడి నుండి వెళ్ళిపోదామనిపించింది చదువు మానివేయాలనిపించింది. ఆనాడు గేలి చేసినందుకే నాకు కోపము. ఆ కోపాన్ని దృష్టిలో నుంచుకొని ఈనాడు అతనికి సహాయము చేయలేదు నా మనస్సు నాకు ఎదురు తిరిగింది.

"ఛీ దుర్మార్గుడా? అప్పుడేదో తెలియని దశలో ఏదో చేస్తే ఈనాడు తెలిసి నీవిలా చేస్తావా?" అంటు నన్ను ప్రశ్నించింది.



★

అమృతా ఫిలింసు వారి రంగుల చిత్రం "చుట్టాలున్నారు - జాగ్రత్త" లో ఒక దృశ్యం.

★

"శత్రువులైనా శరణంటే రక్షించాలి అనేది చిన్నప్పటి నుండే చదివావే ఆ చదువు ఏమైంది?" అంటు నన్ను తూలనాడింది.

"పైగా అతనిని చేరదీయకపోవడమే కాగా, అతని వస్తువులను తీసుకొని వలుకుతున్నావా?" అంటూ ఆడిపోసింది.

ఆఖరికి అతని గుడ్డలు ఎంతకో అంతధరకు అమ్మి సొమ్ము చేసుకుంటావా? పాపము అతని కుటుంబము ఏ దశలో వుందో? నీ కొడుకే ఈ దశలో ఉంటే ఎంత బాధ పడేవాడివి? పాపము ముసలి తనంలో నున్న అతని తల్లిదండ్రులు ముందెలా బ్రతుకుతారో? నీ ఆనాటి కోపము ఈనాడు ఒక ప్రాణిని బలికొంది చూసావా? అంటూ నన్ను చిలిపిచేసింది.

నా మెడలోనున్న గొలుసు పాములా జరజరా ప్రాకి నట్లనిపించింది.

వేళ్ళనున్న ఉంగరాలు తేళ్ళలా అగుపించాయి.

కట్టుకున్న వాచి వాతలకన్న ఎక్కువగా బాధను గొలిపింది.

ఎదలో ఎంతో కలత.

అన్యాయం... అన్యాయం...

ద్రోహం... ద్రోహం... అనే మాటలు ఒక్కుమ్మడిగా నన్ను చుట్టుముట్టాయి.

ఆఖరికి ఆ అలజడి తగ్గింది.

అన్యాయం అని నా ఎదను ఏదో తట్టింది.

ఆ బంగారు గొలుసు, ఉంగరాము, వాచిని తీసి జేబు రుమాల్లో కట్టాను.

బయల్దేరడానికి సిద్ధంగా నున్న ఒక బస్సువైపు చూసి తృప్తిగా కదిలాను......

అంతలో మా శ్రీమతి "కాఫీ రెడీ" అని నన్ను తట్టి లేపింది. నాకల చెదిరింది.





అశ్వినీ చిత్ర వారి

"లక్ష్మి" చిత్రంలో

జయచిత్ర - అన్నపూర్ణ.

మహాభయంకరమైన ద్వేషాన్ని జయించగలిగినది ప్రేమ ఒక్కటే.

చెడుని మంచితో గెలువు. శతృవుని ప్రేమతో జయించు.

—మార్టిన్ లూథర్ కింగ్.

సాంఘిక విప్లవంలో ఎంతపెద్ద త్యాగమైనా ఎక్కువగాదు. ఎంతచిన్న త్యాగమైనా వృథాగా పోదు.

—లవణం.

అహింస ఆచరణలో మరణించడమే వీరత్వం.

—గాంధీ.